**కథ**

అదో ముచ్చటైన మూడు గదుల చిన్న పెంకుటిల్లు-ఇంటి ముందు వరండా-ఆ వరండాని ఆనుకొని హాలు అనిపిలవబడే ఓ చిన్నగది- దానికి ఓ వైపు వంటిల్లు-మరోవైపు పడకగది ఉన్నాయి.

ఇంటి చుట్టూ కాస్త విశాలంగా ఉన్న ఖాళీ జాగాలో ముందువైపు రకరకాల పూల మొక్కలు, వెనకవైపు కూరగాయ మొక్కలు ఉన్నాయి. ఇంటి వెనక భాగంలో ఓ గిలక బావి ఉంది. దాని వ[illegible]ందు నిలబడి నీళ్ళుతోడి మొక్కలకి పోస్తోంది లక్ష్మి.

నూతి పళ్ళెంకొక మూలగా ఉన్న [illegible]ము గుండా నీరు మొక్కలకి సరిగా వెళ్తోందో లేదో చూస్తూ, అడ్డుపడుతున్న ఆకులు పుల్లల ఏరి పారేస్తున్నాడు రవి.

ఉన్నట్టుండి ఏదో జ్ఞాపకం వచ్చినట్టు-

''అక్కా!'' అని పిలిచాడు రవి.

''ఏమిటి రవీ'' నీళ్ళు తోడుతూనే అంది లక్ష్మి.

''ఈరోజు పండుగ అన్నావుగా!''

''అవునూ!''

''మరి ఇంతవరకూ ఎవరూ మనింటికి రాలేదేం?'' ప్రశ్నించాడు రవి.

''మనింటికా? ఎందుకు?'' ఆశ్చర్యంగా అడిగింది లక్ష్మి.

''పూలు కొనుక్కోవడానికి వాళ్ళు వస్తే నాకు బాల్ కొంటానన్నావుగా?''

''అదా! వస్తారులే! ఇవాళ పండుగ కదా! వాళ్ళకి ఇంట్లో బోలెడు పని ఉంటుంది. పిల్లలకి తలంట్లు పొయ్యాలి. కొత్త బట్టలు తొడగాలి. ఇంకా బోలెడు పన్లు వుంటాయి. అవన్నీ అయ్యాక అప్పుడు వస్తారు'' తమ్ముడికి సమాధానం చెప్తూనే నీళ్లు తోడిపోస్తోంది లక్ష్మి.

''మరి మనం కొత్తబట్టలు వేసుకోమా?'' అడిగాడు రవి.

''ఎందుకు వేసుకోవద్దు. మనమూ వేసుకుందాం. ఇదిగో ఈ పనైపోగానే ఇంట్లో వెళ్ళి సబ్బు పెట్టి తల రుద్దుకొని కొత్త బట్టలు వేసుకుందాం. ఈలోగా అమ్మ కూడా అనసూయమ్మగారిచ్చిన పిండివంటలు పట్టుకొచ్చేస్తుంది'' అంది లక్ష్మి.

''కొత్త బట్టలు ఎక్కడివే? అన్నయ్య తెచ్చేడా?'' ఆశగా అడిగేడు రవి.

''ఊహూ! నీ పుట్టిన రోజుకి కొన్న బట్టలు ఉన్నాయిగా అవే'' అంది లక్ష్మి.

''ఛీ! అవేం కొత్తబట్టలా? ఒకసారి వేసేసుకున్నానుగా?'' ఏవగింపుగా మొహం పెడ్తూ అన్నాడు రవి.

''అయితే ఏం? ఉతకలేదుగా. ఉతకనన్నాళ్ళు అవి కొత్త బట్టల కిందే లెక్క'' తమ్ముడికి నచ్చచెప్తున్నట్టుగా అంది లక్ష్మి.

''నేను అవేం వేసుకోను. నాకు నిజం కొత్తబట్టలు కావాలి'' ఏడుపు గొంతుతో అన్నాడు రవి.

''అదిగో అలా మారాం చేస్తావంటే అన్నయ్యకి కోపం వస్తుంది. కోపం వస్తే దీపావళికి కొంటానన్న కొత్తబట్టలు కూడా మానేస్తాడు. ఆ తర్వాత నీ ఇష్టం'' బెదిరిస్తున్నట్టుగా అంది లక్ష్మి.

# ఎర

అక్కడే పక్కగా అరుగుమీద కూచుని నీళ్ళ సంభాషణ ఆలకిస్తున్న రమేష్ ఎంతో ఆశ్చర్యపోయాడు. నిన్న మొన్నటి పసిపిల్ల లక్ష్మి అప్పుడే ఎంత పెద్దది అయిపోయింది అనుకున్నాడు. ఊహల పల్లకిలో ఊరేగాల్సిన వయసులో మనసుకు లేని పెద్దరికాన్ని తెచ్చుకుని ఓ పెద్దఆరిందాలా తమ్ముడ్ని ఓదార్చడం చూస్తే చిత్రం అన్పించింది. ఈ ఆడపిల్లలు ఎంతలో ఎదిగిపోతారో అనుకుని ఆశ్చర్యపోయాడు.

''అక్కా!'' సందేహిస్తూనే పిలిచాడు రవి.

''ఏమిటి రవీ?'' ఇంకా ఎక్కడన్నా మొక్కలకి నీరు అందకుండా మిగిలిపోయాయేమో అని చుట్టూ చూస్తూ అడిగింది లక్ష్మి.

''అన్నయ్యతో నాకు కొత్తబట్టలు కొనమని చెప్పవా?'' ఆశగా అడిగేడు.

''అలాగే చెప్తాలే! ముందు ఇవి వేసేసుకో! అన్నయ్య కొత్తబట్టలు కొంటే అప్పుడు అవి వేసుకుందువుగాని''

సరేనన్నట్టు తల వూపాడు రవి.

''మా రవి మంచివాడు! అస్సలు అల్లరి చేయడు కదూ'' అంటూ ప్రేమగా తమ్ముడి చెంపలు నిమిరి లోపలికి తీసుకుపోయింది లక్ష్మి.

ఇద్దరూ లోపలికి వెళ్ళిపోయిన తర్వాత ఒంటరిగా మిగిలిపోయిన రమేష్ బుర్రలో తేనెతుట్టలా ఆలోచనలు ముసురుకున్నాయి.

ప్రతి పండుగకి రవి వేసే ఆ ప్రశ్న మనసుని మెలిపెడ్తోంది. ఆశగా చూసే ఆ రెండు కళ్ళలోకి చూడలేక, చూసి ఆ కళ్ళు కనే కలలు తీర్చలేక సిగ్గుతో చితికిపోతూ ప్రతి పండుగకి వీలైనంతవరకు ఇంట్లో ఉండకుండా తప్పించుకు తిరుగుతాడు రమేష్. తోడబుట్టిన వాడి అసహాయతను తెల్సుకోలేని ఆ చిన్న మనసు అన్నయ్యను పెన్నిధిలా, తన కోర్కెలు తీర్చే కల్పతరువులా భావిస్తూ, రోజంతా ఆ అన్న రాకకోసం ఆశగా ఎదురు చూస్తూనే ఉంటాడు. ప్రతి పండుగకు జరిగే ఆ తంతు గుర్తొచ్చి మనసు కలవర పడసాగింది. ఎన్నాళ్ళిలా అనే ప్రశ్న భయంకర ప్రశ్నార్థకంలా కళ్ల ముందు కదలాడసాగింది. ఆ వయసులో అతి సహజమైన వాడి చిన్న చిన్న కోర్కెలను తీర్చలేని తన అశక్తతకు తల బాదుకోవాలన్పించింది.

అలా ఎంతసేపు కూచున్నాడో గుర్తింపులేని రమేష్ ఎవరో పిలిచినట్టు అయి వెనుతిరిగి చూసాడు.

ప్రసాదరావుగారి నౌకరు రంగన్న.

''నువ్వా రంగన్నా? ఏమిటి ఇలా వచ్చావు? అయ్యగారు రమ్మన్నారా?''

'' అవును బాబూ! అర్జెంట్‌గా ఎంటబెట్టుకు రమ్మన్నారు. ఆరి అల్లుడుగోరికి అదేదో టికెట్..'' అదేమిటో వెంటనే గుర్తురాక తల గోక్కుంటూ ఆగిపోయాడు రంగన్న.

''ప్లేన్ టికెట్టా'' అందించాడు రమేష్.

''ఆ! అదే బాబూ! అది తీసుకు రావాలంట బేగిరమ్మన్నారు!''

''సర్లే! నువ్వెళ్ళి వస్తున్నానని చెప్పు'' అన్నాడు రమేష్.

అలాగేనంటూ వెళ్ళిపోయాడు రంగన్న.

తల్లితో చెప్పేందుకు లోపలికి వెళ్ళి వంటింటి గుమ్మం ముందు నిలబడి తల్లికోసం చూసాడు రమేష్.


పండుగకు ఎవరికో లడ్డూ చేయడానికి ఒప్పుకుంది కాబోలు ఓ పెద్ద గిన్నెలో పట్టిన పాకంలో బూంది దూసి పోస్తోంది రాజేశ్వరి. పొయ్యి వేడికి నుదుటన పట్టిన చెమటను పైట చెంగుతో తుడుచుకుంటూ కొడుకు వచ్చింది గమనించకుండా పని చేసుకుంటోంది రాజేశ్వరి. నలిగి మాసికలేసిన చీర, సన్నగా పొడవుగా సాగిన మెడ మీదకి జారిన సిగ, అందులో అక్కడక్కడా తొంగి చూస్తున్న తెల్లవెంట్రుకలు. తల్లినలా చూడగానే కళ్లలో నీళ్లు తిరిగాయి రమేష్‌కి. పిల్లల పుట్టిన రోజుకి తనే పదిమందికి లడ్డూలు పంచిపెట్టిన తల్లి ఇలా ఎవరికో లడ్డూలు చెయ్యడం చూసి హృదయం ఆవేదనతో మెలితిరిగిపోయింది. ఎలాంటి అమ్మ ఎలా

అయిపోయిందీ అనుకోగానే తండ్రి ఉన్న రోజుల్లో తల్లి రూపం జ్ఞాపకం వచ్చింది.

★★★

రఘురామ్ చేసేది ఓ చిన్న కంపెనీలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం అయినా అదే ఓ పెన్నిధిలా దర్జాగా దర్పంగా ఉండేవాడు. తన ఇల్లు ఓ చిన్న సంస్థానంలా, అందులో రాజేశ్వరి ఓ సంస్థానాధీశ్వరురాలుగా, పిల్లలు చిన్న చిన్న జమీందారుల్లా చూసేవాడు. తను తిన్నా తినకపోయినా భార్యాపిల్లలు సంతోషంగా ఉంటే చాలని, వాళ్ళు అసంతృప్తితో బాధపడకూడదని తనకు వీలైనంతలో మార్కెట్లో వచ్చిన ప్రతి వస్తువూ కొని తెచ్చేవాడు. భార్య ఎప్పుడూ నలగని చీరలో చక్కగా ముస్తాబై కనువిందు చేయాలని కోర్కె రఘురామ్‌కి. అతని అభిప్రాయానికి తగినట్టుగానే రాజేశ్వరి భర్త వచ్చేసరికి ఇస్త్రీ చేసిన చీర కట్టుకుని కళ్ళకు నిండుగా కాటుక పెట్టుకుని తలనిండా పూలు సింగారించుకుని వాకిట్లో ఎదురయేది. భార్యని చూసి మురిసిపోయేవాడు రఘురామ్. పసిమిచాయలో, ఎవరో శిల్పి అతి జాగ్రత్తగా మలిచిన శిల్పంలా ఉండే భార్య అంటే గర్వంగా ఫీల్ అయ్యేవాడు. చక్క గా తయారైన భార్యాపిల్లల్ని తీసుకుని ప్రతి సాయంత్రం ఎక్కడికో అక్కడికి లీ ంకు వెళ్ళేవాడు. ఒకరికోసం ఒకరు అ ట్టు అన్యోన్యంగా ఉన్న ఆ దంపతులని సి భగవంతునికే కన్ను కుట్టిందా అన్నట్టు రో లా ఉద్యోగానికి బయల్దేరిన రఘురామ్ ఓ రోజు రిగి ఇంటికి రాలేదు. దారిలో ప్రమాదానికి గురై అక్కడికక్కడే మరణించాడు. తన మర ంతో తన చిన్న సంస్థానం ఛిన్నాభిన్నమైపోత దని తెలియని రఘురామ్ ఎవరూ అందు లేని సుదూర తీరాలకు తరలి వెళ్ళిపోయాడు.

భర్త మరణంతో ఒంటరిదైపోయిన రా శ్వరి ఒక్కసారిగా మోయలేని బరువు మీదప రికి బెంబేలెత్తిపోయింది. మహాసముద్రంలాం ఈ ప్రపంచంలో అంతగా చదువురాని తను రెక్కలు రాని పక్షులు లాంటి పిల్లల్ని పెట్టుకుని ఎలా బతకాలో, ఏం చెయ్యాలో తెలియక తికమకపడిపోయింది. అప్పటికే పదిహేను ఏళ్ళవాడైన రమేష్ పరిస్థితినర్థం చేసుకుని తల్లికి ధైర్యం చెప్పాడు. కుటుంబ బాధ్యత మీదకెత్తుకుని, అక్కడా అక్కడా చిన్న చిన్న పన్లు చేస్తూ, వాళ్ళకి వీళ్ళకీ ట్యూషన్లు చెప్తూ డబ్బు సంపాదించి తల్లికివ్వడం ప్రారంభించాడు. గతి తప్పిన జీవిత నౌకకు చుక్కానిలా కొడుకు నిలబడడంతో నెమ్మదిగా తేరుకుంది రాజేశ్వరి. తన వంతు బాధ్యతగా వాళ్ళింట్లో, వీళ్ళింట్లో పని చేస్తూ డబ్బు సంపాదించడం ప్రారంభించింది. భర్త పోయాక వచ్చిన డబ్బుతో ఉండేందుకు ఓ చిన్న ఇల్లు ఏర్పాటు చేసుకుని, ఖాళీ జాగాలో కూరలు, పువ్వులు పండిస్తూ వాటిని అమ్మగా వచ్చిన డబ్బు ప్లస్ తమ సంపాదనలు కలబోసి గుట్టుగా సంసార రథాన్ని లాగిస్తున్నారు. ఈలోగా రమేష్ ప్రైవేట్‌గా చదివి బి.కామ్ పాసయ్యాడు.




ఆలోచనా ప్రవాహంలోపడి కొట్టుకుపోతున్న రమేష్-

''ఏమిట్రా మాట్లాడవు? ఏం కావాలి?'' అన్న తల్లి ప్రశ్న వినబడి ఈ లోకంలోకి వచ్చాడు.

''ఏమీ వద్దమ్మా! ప్రసాదరావుగారింటికి వెళ్తున్నానని చెప్పడానికి వచ్చాను''


''హు! అప్పుడే కబురు వచ్చేసిందన్నమాట. ఇంతవరకూ రాకపోతే ఇక బయటికి పోవేమో, ఈవేళైనా ఇంటిపట్టున ఉండి కడుపునిండా తింటావని ఆశపడ్డాను. ప్రాప్తం లేదన్నమాట'' బాధగా అంది రాజేశ్వరి.

''అలా బాధపడ్తే ఎలా అమ్మా? ఇంటి పట్టున కూచుని తింటామంటే మనలాంటి వాళ్ళకి ఎలా? ఏదో ఆ ప్రసాదరావుగారు అప్పుడప్పుడూ ఇలా కబురు పెట్టి కాణీ పరకా చేతిలో పెట్టబట్టి కాస్త ఊపిరి తీసుకోగలుగుతున్నాం. అదీ లేకపోతే ఎంత

పి. లక్ష్మి

బాధపడిపోతావో ఆలోచించు'' తల్లికి నచ్చచెప్తున్నట్టుగా అన్నాడు రమేష్.

''ఆ ఇస్తున్నాడులే పది పల్లకో పది ై ు. ఆ చాకిరీయే బయట చేసుకుంటే ఎంతో సంపాదించేవాడివి. ఎందుకొచ్చిన మి ేలపు కొలువు వద్దురా అంటే వినవు. ప్పుడా మహానుభావుడి ఇంటికెళ్తే తిరిగి కొంపకి ేది ఏ రాత్రికో. ఆ మహానుభావుడి పరిచయం క్షణాన అయిందోకాని అప్పట్నించీ కడుపునిండ తిండీ, కంటినిండా నిద్రా



సుజానే హృతి

మొన్నటికి మొన్నెవరో మీరు హృతిక్ క ... అనడిగితే- 'నో...అయామ్ సుజానే హృతిక్' అన్నాడట. ది జోకో సీరియస్సో అర్థం కాలేదా శాల్తీకి.

తీరా ఆరా తీస్తే సుజానే అంటే నాకంత ఇ . కామన్‌గా మొగుడి పేరు తగిలించుకుంటారు. నేను మా ిడ పేరు తగిలించుకున్నాను- అని సరదాగా చెప్పాడట.

-విశ్రుత

కరువైపోయింది నీకు.''

తల్లి విసుర్లు దేనికో అర్థం చే కోలేని అమాయకుడు కాదు రమేష్. ప్రసాద ుగారు బాగా పరపతి ఉన్న మనిషి. ఆయనకి స ంలో పెద్ద పెద్ద వాళ్ళతో పరిచయాలు ఉన్నా ఇలా రంగన్నతో కబురుపెట్టి చిల్లర మల్లర నులు పురమాయించి కాణీ పరకా చేతిలో పెట్టే ులు, ఆ పరిచయాలు ఉపయోగించి ఏదో ఒక ్యోగం వేయించొచ్చు కదా అన్నది ఆవిడ బా తల్లి అజ్ఞానానికి జాలిపడ్తాడు రమేష్. ఒక మని ఇంకో మనిషికి ఏదన్నా సాయం చేయాలంటే ఆ నిషి అతనికి సమీప బంధువు అయినా కావా లేదా స్నేహితుడన్నా, కనీసం ఆత్మీయుడన్నా వాలి. ఇవేవీ కాని తనకు ప్రసాదరావుగారు ్యోగం వేయించాలనుకోవడం అత్యాశే అన్నది ిడకి అర్థం కాదు. ఆయన కబురు పంపినప్పుడ ఇలా కోపంతో మండిపడ్తూ ఉంటుంది. తల్లి ాన్ని పట్టించుకోకుండా ప్రసాదరావుగారు ురు పంపించినప్పుడల్లా వెళ్తాడు రమేష్. తన మంచితనంతో ఆయన హృద ాన్ని స్పందింపజేసి, తనకి ఉద్యోగం చిన్నదై సరే వేయించేలా ఆయన్ని ప్రేరేపించాలని రమేష ్పన. అందుకే ఆయన ఎప్పుడు కబురు పంపినా, పని చెప్పినా చేసి, ఆయన ఇచ్చేది పు ుని వస్తూంటాడు. ఇలా రంగన్నతో కబుర ంపి, చిన్న చిన్న పనులు పురమాయించి, అలా పురమాయించిన పల్లకి అప్పుడ డూ ఎంతోకొంత ముట్టచెప్పే అలవాటు ప్రా ంభం అయిన క్షణాలు జ్ఞప్తికి వచ్చాయి రమేష్‌కి.

అవి రమేష్ బి.కామ్ కొత్తగా పా ున రోజులు. జీవితం పట్ల ఆశతో ఏదో సాధి మనే తపనతో ఉద్యోగాల వేటలో ఇంటర్వ్యూలకి హాజరవుతున్న రోజులు. ప్రసాదరావుగారు పరిచయమైన ఆరోజు కూడా ఎప్పటిలాగే ఒక ప్రముఖ కంపెనీలో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకు వెళ్లాడు రమేష్. అప్పటికి ఎన్నో ఇంటర్వ్యూలకి అటెండు అయిన అనుభవంతో ఆవేళ సెలక్షన్ బోర్డు మెంబర్లడిగిన ప్రశ్నలన్నిటికీ తడుముకోకుండా టకటకా సమాధానాలు చెప్పాడు. తను చెప్పిన సమాధానాలు వాళ్ళకి సంతృప్తిని కలిగించాయని గ్రహించి సంతోషంతో పొంగిపోయాడు. గ్యారంటీగా ఈ ఉద్యోగం తనకే వస్తుందన్న భరోసాతో ఉత్సాహంగా బయటికి వచ్చిన రమేష్‌కి ఆశనిపాతంలాంటి వార్త ఒకటి తెలిసింది. ఇంతకుముందు అటెండ్ అయిన ఇంటర్వ్యూలలాగే ఇది కూడా అంతా హంబక్ అనీ, ఇంటర్వ్యూకి ముందరే కేండిడేట్ సెలక్షన్ పూర్తయిపోయిందనీ, తెలిసి హతాశుడయిపోయాడు. చర్వితచరణంగా సాగుతున్న ఈ ఉదంతాలతో ఉద్యోగానికి కావలసింది ప్రతిభ కాదనీ, ఉత్తర దక్షిణాల్లో ఏదో ఒకటి ఉంటే చాలని అర్థమై అవి రెండూ లేని తనకు ఉద్యోగం రావడం కల్ల అని నిరాశతో చేతిలోని బయోడేటా ఉన్న ఫైల్‌ని కసిగా విసిరికొట్టాడు రమేష్.

''ఇటువంటిదేదో జరుగుతుందని నిన్ను చూడగానే ఊహించాను'' అన్న మాటలు వినబడి వెనుతిరిగి చూసాడు రమేష్.

తను విసిరేసిన ఫైల్ పట్టుకొని తనవైపే వస్తున్న నిలువెత్తు మనిషి కన్పించాడు.

స్వచ్ఛతకు మారుపేరా అన్నట్టు తెల్లని శరీరవర్ణం. ప్రపంచంలోని కారుణ్యం అంతా ఆ కళ్లలోనే ఉందా అన్నట్టు కరుణ తొణికిసలాడే కళ్లు.

ప్రశాంతమైన మొహం. అప్రయత్నంగానే చేతులెత్తి నమస్కరించాడు రమేష్.

''చూడు బాబూ! ఒక ఇంటర్వ్యూలో ఫెయిల్ అయినంత మాత్రాన ఇంక పనికి రాము అనుకోకూడదు. జీవితం వైకుంఠపాళీ లాంటిది. ఆకాశానికి ఎగరేసే నిచ్చెనలతోబాటు అధఃపాతాళానికి కృంగదీసే పాములూ ఉంటాయి. ఆ రెంటినీ సమభావంతో తీసుకుని ధైర్యంగా ముందుకు సాగడమే మనిషిగా మనం చెయ్యాల్సింది. ఇది రాలేదని నిరుత్సాహపడకు. ధైర్యంగా ప్రయత్నిస్తూండు. ఏదో ఒక రోజు అదృష్టదేవత నీ తలుపు తట్టకమానదు. విష్ యు ఆల్‌ది బెస్ట్'' అని ఫైల్ చేతిలో పెట్టి వెళ్ళబోయి ఏదో గుర్తుకు వచ్చినట్టు వెనక్కి వచ్చాడు.

''ఇదిగో నా విజిటింగ్ కార్డ్. నా పేరు ప్రసాదరావు. నీకు తీరికున్నప్పుడు వచ్చి కలుస్తూ వుండు. నాకు తెలిసిన వాళ్ళెవరి దగ్గరయినా ఖాళీలేర్పడితే నీకు వేయిస్తాను'' అని కార్డ్ చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు.

అలా మొదలైన ఆ పరిచయం అలా అలా పెరిగి రమేష్‌కి చిన్న చిన్న పన్లు చెప్పడం వరకు సాగింది. ఇంట్లో కూరగాయలు తేవడం దగ్గర్నించి ఎయిర్ పోర్ట్‌లో టికెట్ బుక్ చేయించడం వరకు అన్నీ రమేష్ పన్లే. ఇప్పుడు అలా చేయించుకున్న ఆ పన్లకి విలువ కట్టి అప్పుడప్పుడు ఎంతోకొంత ముట్ట చెప్పడం ప్రారంభించాడు ప్రసాదరావు. మొదట్లో మొహమాటపడినా, తరువాత, తరువాత అవసరాలకి వత్తిడి అధికమవడంతో తీసుకోవడం ప్రారంభించాడు రమేష్. ఆనాడు ప్రారంభం అయిన ఆ పరిచయం ఈనాటివరకూ అలా సాగుతూనే వుంది..

ఆలోచనల్లో పడి ఇంటి నుండి ఎంత దూరం వచ్చిందీ గమనించలేదు రమేష్. వెనకగా ఎవరో చప్పట్లు కొట్టి పిలుస్తున్నట్టుగా తోచి వెనుతిరిగి చూసాడు.

తన క్లాస్‌మేట్ మాధవ్- ఆగమన్నట్టుగా సౌంజ్ఞ చేస్తూ పరిగెత్తుకుని వస్తున్నాడు.

ఎందుకో అర్థంకాక ఆగిన రమేష్‌ని వచ్చి కలిసాడు మాధవ్.

''ఏమిట్రా బాబూ అంత పరధ్యానం! పిలిచీ, పిలిచీ నా నోరుపడిపోయింది'' అన్నాడు మాధవ్.

''సారీరా వినపడలేదు!'' అన్నాడు రమేష్.

''సర్లే! ఇదిగో ఇది ఇద్దామనే వచ్చాను. నీకు సూట్ అయే జాబ్ ఒకటి ఈ కంపెనీలో ఉంది. ఇదిగో ఎడ్వర్టయిజ్‌మెంట్. ఇది ఇద్దామని మీ ఇంటికి వెళ్తే నువ్వు ప్రసాదరావుగారింటికి బయల్దేరావని మీ చెల్లాయి చెప్పింది. ఆయనతో చెప్తే ఈ ఉద్యోగం గ్యారంటీగా వస్తుంది నీకు.''

''ప్చ్ లాభం లేదురా! ఇంతకు ముందు ఇ...
అని చెప్పి నువ్వు ఇచ్చిన ఎడ్వర్టయిజ్‌మెంట్లు ఎన్...
ఆయనకిచ్చాను. నువ్వు చెప్పిన కంపెనీ...
ఆయనకి తెల్సున్న వాళ్లు ఎవరూ లే...
వేయించలేకపోయారు ఆయన''

''అబ్బ! ఇది అలాంటిది కాదురా! ఇది ఆయ... తప్పక వేయించగలరు. ఆయన క్లోజ్‌ఫ్రె... పద్మనాభరావుగారి కంపెనీలోనే ఆ ఉద్యో... ఖాళీగా ఉంది. ఈసారి సమాచారం అం... సేకరించాకే నీకు చెప్తున్నాను. ఈ విషయం కూ... ఆయనకి గుర్తు చెయ్యి. విష్ యు బెస్టాఫ్ లక్'' ... వెళ్ళిపోయాడు మాధవ్.

మాధవ్ మాటలు సరికొత్త ఆశలు నింప... సంతోషంతో మాధవ్ ఇచ్చిన ఎడ్వర్టయిజ్‌మెం... కాగితం జేబులో పెట్టుకుని ప్రసాదరావుగారి ఇం... దిశగా ప్రయాణం సాగించాడు రమేష్.

★ ★ ★

''ఏరా రమేషూ! నువ్వు అప్లికేషను ఇచ్చి ... కావట్లేదూ! ఇంకా నీ ఉద్యోగం గురించి ఏ సం... తెలియలేదేం?'' అడిగింది రాజేశ్వరి.

''అదే నాకూ అర్థం కావడం లేదమ్మా!

''అవునూ! మీ ప్రసాదరావుగారేమిటి నెల... ఒకసారీ నీకు కబురు పంపలేదు. ఊళ్ళో లేరా...'' అడిగింది రాజేశ్వరి.

''ఊహు ఏదో పని మీద ఊరెళ్ళారట''


''ఓసారి వెళ్ళి చూడరాదూ వచ్చేరేమో! వ... ఉద్యోగం విషయం కనుక్కోవచ్చు''

ఇన్నాళ్ళుగా ప్రసాదరావుగారు ఊర్లో లేకపోవడం రమేష్‌కీ ఆందోళన కలిగిస్తోంది. తను అప్లికేషన్ ఇచ్చి ఆ విషయం ప్రసాదరావుగారికి చెప్పి నెల అవుతోంది. ఇంతవరకూ ఆ విషయం గురించి ఏమన్నా కనుక్కున్నారో లేదో, ఆయన ఫ్రెండ్‌తో చెప్పారో లేదో ఏమీ తెలీదు.

ఆ విషయం చెప్పిన మర్నాటి నుంచి ఊర్లో లేరు ప్రసాదరావుగారు. తనకి పరిచయం అయిన ఇన్నాళ్ళలో ఇన్నిరోజులు ఊరెళ్ళడం ఇదే మొదటిసారి. ఎక్కడికి వెళ్ళారో ఏమో? ఈ నెల రోజుల్లో కనీసం ఓ వందసార్లైనా ఆయన్ని కలుసుకోవడానికి వెళ్ళి ఉంటాడేమో! ఎప్పుడు వెళ్ళినా నోవేకెన్సీ బోర్డులాగా ఇంకా రాలేదన్న సమాధానమే.

★ ★ ★

ప్రసాదరావుగారిల్లు సమీపిస్తూనే ప్రసాదరావుగురించి అడగాలని ఎవరైనా కనిపిస్తారేమోనని చుట్టూ చూసాడు రమేష్. ఎవరూ కనిపించకపోవడంతో, సందేహిస్తూనే లోపలికి ప్రవేశించి ప్రసాదరావుగారు తనని సాధారణంగా కలుసుకొనే గదివేపు నడిచాడు రమేష్. ప్రసాదరావుగారు ఎవరితోనో మాట్లాడుతూ ఉండడం గమనించి 'అమ్మయ్య వచ్చేసారన్నమాట!' అనుకున్నాడు. ఆ వ్యక్తివెళ్ళిపోయేవరకూ గది బయటే నిరీక్షించడం మొదలుపెట్టాడు.



''ఇదిగో పోస్టింగ్ ఆర్డర్. రేపే వెళ్ళి జాయినవ్వు. మొదటి నెల జీతం అందగానే మిగతా పైకం తెచ్చి ఇవ్వాలి తెల్సిందా? ఉద్యోగం వచ్చేసింది కదా అని తోక జాడించడానికి ప్రయత్నిస్తే కత్తిరించేయగల్ను జాగ్రత్త. అది ఎవరి కంపెనీయో అనుకునేవు. నా ఫ్రెండ్‌దే అది. నిముషాల మీద ఊడబీకించేగల్ను. సుస్మితా ఇండస్ట్రీలో ఉద్యోగం రావడం అంటే మాటలు కాదు. ఒళ్ళు దగ్గర పెట్టుకుని మసలుకో'' హెచ్చరికగా అన్నాడు ప్రసాదరావు.

సుస్మితా ఇండస్ట్రీ పేరు వింటూనే ఉలిక్కిపడ్డాడు రమేష్. తను ఖాళీ ఉందని చెప్పింది ఇందులోనేగా? రెండు ఖాళీలున్నాయా...! అర్థంకాలేదు.

ఫస్ట్ మంత్ సేలరీ రాగానే పైకం తెచ్చిస్తానని చెప్పి ఆ వ్యక్తి నిష్క్రమించాడు.

లోపలికి వెళ్ళబోయిన రమేష్‌కి తిరిగి మాటలు విన్పించడంతో ఆగిపోయాడు.

''ఈ ఉద్యోగం ఇతనికి ఇప్పిస్తున్నారేమిటి మావయ్యగారూ. రమేష్ రికమెండ్ చెయ్యమని అడిగాడుగా'' ఆశ్చర్యంగా అడిగేడు ప్రసాదరావుగారి అల్లుడు రమణమూర్తి.

''అవునోయ్... అయితే ఏమిటి?'' విలాసంగా నవ్వుతూ అన్నాడు ప్రసాదరావు.

''అదికాదు. మరీ..'' ఏం చెప్పాలో అర్థంకాక మధ్యలో ఆగిపోయాడు రమణమూర్తి.

''అతను చెప్పాడు కాబట్టి అతనికి ఇప్పించాలి లేకపోతే ఏమన్నా అనుకుంటాడని నీ అనుమానం అవునా?''

అవునన్నట్టు తల వూపాడు రమణమూర్తి.

''చూడు రమణా! జీవితం వ్యాపారం లాంటిదోయ్! అవకాశాలు వచ్చినప్పుడే అందుకుని ముందుకు సాగాలి. ప్రతి విషయంలో నిజాయితీగా ఉంటామంటే పనికి రాదోయ్. పట్టూ విడుపూ ఉండాలి. మన ఈ ప్లేస్‌మెంట్ బిజినెస్‌కి రమేష్ ఓ పెట్టుబడి లాంటివాడు. అతనికి ఉద్యోగం అత్యవసరం. దానికోసం ఎక్కడెక్కడి సమాచారమూ సేకరిస్తాడు. మనమేదో అతనికి ఉపకారం చేస్తామన్న భ్రాంతిలో ఆ సమాచారాన్ని మనకి అందిస్తాడు. మనం దాన్ని ఒడుపుగా అందుకని క్యాష్ చేసుకుంటాం. అంతే.''

''మరి..'' ఏదో అనబోతున్న అల్లుడ్ని మధ్యలోనే కట్ చేస్తూ-

''అతనికి తెలిసిపోతే ఎలాగ? అనేగా నీ అనుమానం? మనకి వచ్చే ఇన్ఫర్మేషన్ ఆగిపోతుంది అంతేగా! సమాజంలో ఇలాంటి నిరుద్యోగ మత్స్యాలు కోకొల్లలు రమణా! అవకాశాలు అనబడే ఎరలకోసం ఆశగా చూసే ఇలాంటి మధ్యతరగతి చేపపిల్లలు సవాలక్ష ఉంటాయి. అందులో మరో చేపపిల్లని ఒడుపుగా వలవేసి పట్టుకోవడమే. దట్సాల్'' నవ్వుతూ అన్నాడు ప్రసాదరావు.

ప్రసాదరావు నవ్వు వెనక మొదటిసారిగా బుసకొట్టే కాలనాగు కన్పించి ఖంగుతిన్నాడు రమేష్.

✪

## ఈషా కబుర్లు

ఈషా డియోల్ గురించి ఎప్పుడైనా విన్నారా?

★ హేమమాలిని గారాల పట్టి ఈషాకు మమ్మీ అంటే బోల్డు ఇ[illegible]మట.

★ నేను హీరోయిన్‌ని అవడం పప్పాకి యిష్టం లేదు. అయినా [illegible]కు యాక్టింగ్‌లో బోల్డు చిట్కాలు చెబుతారంటోంది.

★ చిన్నప్పుడు బాగా అల్లరి చేసేదాన్ని. యిప్పటికీ సెట్స్‌లో [illegible]రి చేసి డైరెక్టర్స్‌ని, హీరోల్నీ ఆట పట్టిస్తాను. (ఎంతయినా [illegible]ంద్ర, హేమల ముద్దుల కిడ్ కదా... చచ్చినట్టు భరిస్తారు)

- విశ్రుత